జోరుగా పచ్చదనం-స్వచ్ఛదనం

- పలుచోట్ల వీధులను శుభ్రం..కుక్కలకు వ్యాక్సినేషన్
- పరిశుభ్రతపై అవగాహనర్యాలీలు
- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నేరేడ్‌మెట్:డిఫెన్స్‌కాలనీలో మొక్క నాటుతున్న ఐఏఎస్ అధికారి దేవసేన తదితరులు



తూంకుంట మున్సిపాలిటీలో మొక్క నాటుతున్న అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ శామ్‌సన్, తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటగోపాల్

కాప్రా డివిజన్ నిర్మల్‌నగర్‌లో వీధికుక్కలకు వ్యాక్సినేషన్. పాల్గొన్న కార్పొరేటర్ స్వర్ణరాజు, డీసీ ముకుందరెడ్డి

జవహర్‌నగర్: వాటర్ ట్యాంకులను పరిశీలించిన జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణారెడ్డి, మేయర్ శాంతి, కార్పొరేటర్లు

చర్లపల్లి:కుషాయిగూడ వార్డు కార్యాలయంలో దోమల నివారణపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

ఉప్పల్: వీధుల్లో దోమల నివారణకు మందులు పిచికారీ చేస్తున్న సిబ్బంది. పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్, డీసీ ఆంజనేయులు

శామీర్‌పేట, ఆగస్టు 6: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి జయప్రదం చేయాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రత్యేక అధికారులు డిప్యూటీ సీఈవో నీరజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు అన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, లక్ష్మాపూర్ గ్రామాల్లో పర్యటించి స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజలను భాగస్వాములను చేసినప్పుడే కార్యక్రమంలో జయప్రదం అవుతుందన్నారు. గ్రామంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటడం, నీటి పరిశీలన, కాలనీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలతో పాటు కాలనీల్లో పర్యటించి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అదే విధంగా తూంకుంట మున్సిపాలిటీలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ శామ్‌సన్ తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావుతో కలిసి మొక్కలు నాటి చెరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సైదుల, డీపీవో వెం కయ్య, డీఆర్‌డీఏ పీడీ సాంబశివరావు, డీఎల్‌పీవో సాంబిరెడ్డి, ఎంపీడీవో మమతభాయి, ఎంపీవో వినుత్న రెడ్డి,మంగతాయారు, ఏఈపీఆర్ వైశంపాయి, ఆర్ఐ కుమార్, వైద్యురాలు సంగీత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి డీఎండబ్ల్యువో వాణి, కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్ పాండు, మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, లక్ష్మాపూర్ గ్రామంలోఎంపీడీవో వత్సలా దేవి, పంచాయతీ కార్యదర్శి శోభ, డ్వాక్రా సంఘాల సభ్యులు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం గ్రామంలోడీఎల్‌పీవో సాంబిరెడ్డి పర్యటించిన రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హర్షవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

కీసర: తిమ్మాయిపల్లిలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న దృశ్యం



మల్కాజిగిరి: వెంకటాపురం డివిజన్‌లో మొక్క నాటుతున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్లాపూర్: మే ఫ్లవర్ హైట్స్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరంతో పాటు దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే

చర్లపల్లి: విద్యామారుతీనగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి

చర్లపల్లి, ఆగస్టు 6 : నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని విద్యామారుతీనగర్, రామకృష్ణనగర్ కాలనీలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఇంజినీరింగ్ ఏఈ కిర్తీతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు నిధులు కేటాయిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్,కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి కళాశాలలో సాంస్కృతిక దినోత్సవం

సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

ఉప్పల్, ఆగస్టు 6: రామంతాపూర్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్‌గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోత్స్న, అబ్బాస్, మానస, చంద్రశేఖర్, సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో సీసీ రోడ్డు కూల్చివేత

అధికారులతో వాగ్వివాదానికి దిగిన స్థానికులు

మేడ్చల్,ఆగస్టు 6: ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు వేసిన రోడ్డును కూల్చివేతకు రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. అయితే స్థానికులు కూల్చివేతలకు అడ్డుపడ్డారు. వివరాల్లోకి వెళితే...మేడ్చల్ పట్టణ పరిధిలోని కిష్టాపూర్ రోడ్డు పక్కన ఉన్న 145 సర్వే నెంబరులో 2.29 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఈ సర్వే నెంబరులో గతంలో ఉన్న రోడ్డును ప్రైవేట్ వ్యక్తులు సీసీ రోడ్డుగా మార్చారు. సర్వే నెంబరు వెనుకాల ఏర్పాటు చేసిన వెంచర్‌కు ప్రయోజనం కలిగేలా ఈ రోడ్డు నిర్మాణం జరిగిందని పలువురి నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లడంతో మండల రెవెన్యూ అధికారులను కూల్చివేతలకు ఆదేశించారు. మంగళవారం సర్వేయర్ వినోద్, అధికారులు సిబ్బందితో కూల్చివేతలకు సిద్ధమయ్యాయి. స్థానికులు కొంత మంది దీన్ని అడ్డుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేసి, ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్టు గుర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని వెనుదిరిగారు.

మురుపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

తుర్కపల్లిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు.

శామీర్‌పేట, ఆగస్టు 6 : చిన్నారులకు పుట్టిన నాటి నుంచి తల్లిపాలు(ముర్రుపాలు) తాగించాలని సూపర్‌వైజర్ రేణుక అన్నారు. శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, విజయలక్ష్మి, సుజాత, లావణ్య, ఏఎన్‌ఎం లలిత, వైద్యురాలు సృజన, ఆశ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జవహర్‌గనర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న మేయర్ శాంతి, కార్పొరేటర్లు తదితరులు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

నాగారం మున్సిపాలిటీ 20వ వార్డులో ఇంకుడు గుంతను తవ్వుతున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ పరిదిలోని 3వ వార్డు అయ్యప్ప కాలనీ, రాఘవేంద్ర కాలనీలో రూ. 12 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులను మంగళవారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ కళావతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ కార్యాలయంలో బోనాలు

కాప్రా, ఆగస్టు 6: జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ కార్యాలయం ఆవరణలోని శ్రీకనకదుర్గ ఆలయంలో మంగళవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిబ్బంది అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది అమ్మవారిని దర్శించుకొన్నారు.

జయశంకర్ సార్ చిరస్మరణీయులు

- సార్ విగ్రహానికి పూలమాలలు
- ఘనంగా నివాళులర్పించిన నాయకులు
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు

అల్వాల్ చౌరస్తాలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంబీజీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్

అల్వాల్ సర్కిల్ భూదేవినగర్‌లోని గద్దర్ సమాధిపైన పూలువేసి నివాళులర్పిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్,గద్దర్ కుటుంబసభ్యులు

మల్కాజిగిరి, ఆగస్టు 6: ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ చిరస్మరణీయులని ఎంబీజీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి,గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ప్రొఫెసర్ కోదండరాం వారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ భార్య విమల, కుమారుడు సూర్యం, కూతురు డాక్టర్ వెన్నెల, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, జితేంద్రనాథ్, నాయకులు అనిల్‌కిశోర్, సురేందర్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, సీమ శ్రీనివాసరావు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **కీసర:** మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా,సిబ్బంది పాల్గొన్నారు.
- **ఘట్‌కేసర్:** కాచివాని సింగారం గ్రామంలో జయశంకర్‌సార్ విగ్రహానికి నాయకులు,అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో.బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బస్వరాజ్ గౌడ్,ఎంపీపీసుదర్శన్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, నరేష్, అజయ్,శ్రీకాంత్,స్నేహ, శంకర్,దినేష్, అశోక్‌గౌడ్,వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.
- **మేడ్చల్‌కలెక్టరేట్:** ప్రొఫెశ్రీసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియ, ఏఓ రాంమ్మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- శామీర్‌పేట ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా లక్ష్మాపూర్, అలియాబాద్, అనంతారం, తదితర గ్రామాల్లో ఆయ న చిత్రపటానికి నివాళులర్పి చిన్నారులకు మిఠాయిలు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాల ప్రత్యేక అధికారులు నీరజ, సైదులు, డీపీవో వెంకయ్య, డీఆర్‌డీఏ పీడీ సాంబశివరావు, డీఎల్‌పీవో సాంబిరెడ్డి, ఎంపీడీవోలు వత్సలాదేవి, మమతభాయి, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.
- **జవహర్‌నగర్:** కార్పొరేషన్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మేయర్ శాంతి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- **మేడ్చల్ రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది.
- **మేడ్చల్:**జయశంకర్‌సార్ జయంతిని పురస్కరించుకొని మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్రనగర్ కాలనీ జయశంకర్ చౌరస్తాలో ఉన్న జయశంకర్ విగ్రహానికి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, విగ్రహ కమిటీ సభ్యులు సత్యపాల్‌రెడ్డి, భద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్, నాయకులు పూలమాల వేసి, నివాళులర్పించారు.మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన జయశంకర్ జయంతిలో పాల్గొన్న చైర్‌పర్సన్ దీపికారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- **చర్లపల్లి:** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చర్లపల్లి పారిశ్రామికవాడలోని జయశంకర్ చౌరస్తాలో జయశంకర్ విగ్రహానికి ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డిలు ఐలా పాలకవర్గం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు సీఐఏ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, హనుమాన్ ప్రసాద్,కిశోర్‌కుమార్, రాము పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపట్ట వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి

శామీర్‌పేట: అలియాబాద్‌లో జయశంకర్ జయంతి సందర్భంగా చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న తాళ్ల జగదీశ్‌గౌడ్, వెంకటేశ్, సందీప్‌గౌడ్

బిట్స్ ఫిలానీలో సీఆర్ఇన్ఎన్ఎస్ ప్రారంభం

జవహర్‌నగర్, ఆగస్టు 6: దేశ భద్రాతా సామర్థాలు పెంచడానికి సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎక్స్‌లెన్స్ ఇన్ నేషనల్ సెక్యూరిటీ సంస్థలు సమగ్ర దృష్టి సారించడం అభినందనీయమని డీఆర్‌డీవో మాజీ చైర్మన్, డీడీఅండ్‌డీ మాజీ కార్యదర్శి రక్షణ మంత్రి మాజీ అడ్వైజర్ డాక్టర్ జి. సతీష్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో మంగళవారం సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎక్స్‌లెన్స్ ఇన్ నేషనల్ సెక్యూరిటీ(సీఆర్ఇన్ఎన్ఎస్) పరిశోధన విశిష్టత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి లోగోను ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం బిట్స్ ఉపకులపతి ఆచార్య రాంగోపాల్‌రావు మాట్లాడుతూ విద్యా సంస్థలు, పరిశోధనలు వాటాదారుల మధ్య సహకారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి, నేవీ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎవీఎస్ఎం, వీఎస్ఎం సర్జన్ వైస్ అడ్మిరల్ అర్వీసారిన్, వీఎస్ఎం అదనపు డైరెక్టర్, ఆర్మీ డిజైన్ బ్యూరో మేజర్ జనరల్ సీఎస్ మాన్, బిట్స్ ఫిలానీ డైరెక్టర్ ఆచార్య సౌమ్యముఖర్జీ, ఆర్‌అండ్ ఎకోసిస్టం డీన్ ఆచార్య శంకర్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి

మురుగు రహిత నగరంలా తీర్చిదిద్దుతాం

జవహర్‌నగర్, ఆగస్టు 6: జవహర్‌నగర్ కార్పొరేషన్‌ను మురుగు రహిత నగరంలా తీర్చిదిద్దుతామని మేయర్ శాంతి అన్నారు. మంగళవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ 23వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులతో రూ. 5లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు లావణ్యసతీష్‌గౌడ్, నవీన్‌కుమార్, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లిలో ఘనంగా ఎల్లమ్మకు బోనాలు

మేడ్చల్ రూరల్, ఆగస్టు 6: గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఘటం ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం మహిళలు భోనాలతో ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, బాల్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించి బోనాలు సమర్పించిన భక్తులు

అన్నోజిగూడలో సీత్లా పండుగ

ఘట్‌కేసర్,ఆగస్టు6: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోమంగళవారంగిరిజన కుటుంబాలు సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు కొత్త బట్టలు, గిరిజన వేషధారణతో ప్రత్యేక నైవేద్యాన్ని తయారు చేసుకొని ఊరేగింపుగా వచ్చి ఇక్కడి ముత్యాలమ్మ ఆలయంలో కొబ్బరి కాయలు కొట్టి నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో తండా నాయకుడు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతికి ఇద్దరు విద్యార్థుల ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్‌కలెక్టరేట్, ఆగస్టు 6: తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు 4వ తరగతికి జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా విద్యార్థులను అభినందించారు.

బోరు మోటర్ చోరీ

శామీర్‌పేట, ఆగస్టు 6: వ్యవసాయ బోరు మోటర్, వైర్లు అపహరణకు గురయ్యాయి. ఈ సంఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు, రైతుల కథనం ప్రకారం..మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన దుర్గం నర్సింహులు తన వ్యవసాయ పొలం వద్ద బోరుమోటర్ కాలిపోవడంతో సోమవారం సాయంత్రం రిపేర్ చేయించుకుని పొలం గట్టున పెట్టి ఇంటికి వెళ్లిపోయాడు. తిరిగి మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా కనిపించలేదు. తన పక్కన పొలంలో మొలుగు లింగాలు అనే వ్యక్త బోరుమోటర్ వద్ద వైర్ కూడా కనిపించకుండా పోయింది. పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

విద్యార్థి అదృశ్యం

గతిన్‌కృతిన్‌రెడ్డి (ఫైల్)

పీర్జాదిగూడ, ఆగస్టు 6: విద్యార్థి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులకథనం ప్రకారం.మేడిపల్లి విహారికకాలనీలో నివాసం ఉంటున్న కాకతీయరెడ్డి కుమారుడు గతిన్‌కృతిన్‌రెడ్డి (19) నడరంలోని మాదాపూర్‌లో ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. 5న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కీసరను మున్సిపాలిటీగా చేయాలి

వజ్రేష్‌యాదవ్‌ను కోరుతున్న భోగారం కాంగ్రెస్ నాయకులు

కీసర,ఆగస్టు6: భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలను కీసరను ప్రత్యేక మున్సిపాల్టీగా ఏర్పాటు చేయాని కోరుతూ మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలను భోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి విన్నవించారు.

లక్ష్మాపూర్ రెవెన్యూ సమస్యను పరిష్కరించాలి

మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న క్యాతం మధుకృష్ణ.

శామీర్‌పేట,ఆగస్టు6: లక్ష్మాపూర్ రెవెన్యూ సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని లక్ష్మాపూర్ గ్రామస్తుడు క్యాతం మధుకృష్ణ కోరారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.